

పాక్‌కు గూఢచర్యం: ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ 5లో


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -72 ఆదివారం 18 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరి శీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసు కొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. **మిగతాది 2లో...**



# పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

- అఖిలపక్షం ఏర్పాటు



**న్యూఢిల్లీమే17(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, సరిహద్దు వద్ద చోటు చేసుకున్న ఉద్రిక్తతల క్రమంలో పాకిస్తాన్ పై భారత్.. దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం.. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. ఆ బృందాన్ని భాగస్వామ్య దేశాలకు పంపనుంది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ దాడి తర్వాత భారత్.. సరిహద్దు ఉగ్రవాదంపై నిరంతర పోరాటాన్ని తెలియజేసేందుకు మే నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు అఖిలపక్ష ప్రతిని ధులను కీలక భాగస్వామి దేశాలకు పంపబోతోంది. ఈ అఖిలపక్షంలో కాంగ్రెస్ నుండి శశి థరూర్, బిజెపి నుండి రవిశంకర్ ప్రసాద్, జెడియు నుండి సంజయ్ కుమార్ ఝా, బిజెపి నుండి బైజయంత్ పాండా, డిఎంకె నుండి కనిమొళి కరుణానిధి, ఎన్‌సిపి

# భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

- పాక్ ప్రధాని షెహబాజ్ ఒప్పుకోలు



**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** ఇటీవలి ఆపరేషన్ సిందూరలో భాగంగా తమ దేశం భారతదేశపు క్షిపణుల దాడిలో తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాకిస్థాన్ అంగీకరించింది. దేశ ప్రధాని షెహబాజ్ **మిగతా 2లో...**

# ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

- తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య




**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమ యస్ఫూర్తిని మెచ్చుకోవాల న్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు **మిగతాది 2లో...**

# తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** దశాబ్దాల పాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది.



తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, **మిగతా 2లో...**

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం




**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్య మంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని **మిగతా 2లో...**



# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి **మిగతా 2లో...**

# మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

- భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత



**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం **మిగతా 2లో...**

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తు న్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కు కుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

(మొదటి పేజీ తరువాయి)

నుండి సుప్రియా సులే, శివసేన నుండి ఏక్‌నాథ్ షిండే చోటు కల్పించారు.పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. "ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటం నేపథ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ఈ నెల చివర్లో UN భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలను సందర్శిస్తారు. అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జాతీయ ఏకాభిప్రాయం, దృఢమైన విధానాన్ని అఖిలపక్ష ప్రతినిధులు ప్రదర్శిస్తారు. ఉగ్రవాదంపై శూన్య సహనం అనే బలమైన సందేశాన్ని వారు ప్రపంచానికి తెలియజేస్తారు" అని పేర్కొంది.

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోం దన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలే దని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నా మనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

(మొదటి పేజీ తరువాయి)

షరీఫ్ తొలిసారిగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వైమానిక స్థావరాలకు ఎటువంటి ముప్పు జరగలేదని ఇంతకాలం పాక్ సైన్యం, నాయకత్వం చెపుతూ వచ్చింది అయితే ఇందుకు భిన్నంగా షరీఫ్ అధికారిక ప్రకటన వెలువడింది. భారత్ క్షిపణుల దెబ్బ భరించాల్సి వచ్చిందని, తమ దేశ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ నెల పదవ తేదీన ఉదయ ంపూట నమాజులు ముగించుకుని తరువాత ఈతకు వెళ్లానని ఈ దశలో తన సెక్యూర్డ్ ఫోన్ మోగిందని , తనకు సైనిక ప్రధానాధికారి జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ ఫోన్ చేశారని గుర్తు చేసుకున్నారు. దేశంలోని కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్‌గా చేసుకుని భారతదేశ అత్యంత శక్తివంతమైన క్షిపణుల దాడి జరిగింది.ఈ వైమానిక స్థావరం పరిసరాల్లోని కనుమలలోనే అత్యంత రహస్యంగా పాక్ అణ్వాయుధాలు దాచి ఉంచారని వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ నిల్వలకు ఏమైనా ముప్పు వాటిల్లిందా లేదా అనేది ప్రస్తావించకుండా పాక్ ప్రధాని క్షిపణి దాడులు జరిగాయి. వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వివరించారు. తెల్లవారుజామున తనకు దాడి గురించి సమాచారం అందిందని తెలిపారు. భారత క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు చైనా ఆయుధ సంపత్తితో పాటు స్వదేశీ పరిజ్ఞానపు రక్షణవ్యవస్థలను వాడామని చెప్పారు. అయితే వైమానిక స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చెప్పలేదు. సమీపంలో అణు స్థావరాలపై దాడి జరిగినట్లు, అక్కడ రేడియేషన్ జరిగి, స్థానికుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రధాని స్పందించలేదు.

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్టాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరపున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

**● పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ,మే17(జర్నలిస్ట్ వార్త):** సామాజిక వ్యవహారశైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు.హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.

## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

**● ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు**

**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

**● హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాదమే17(జర్నలిస్ట్ వార్త): :** నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి

## : మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి.. కోల్పోయిందేమిటో చెప్పాలని ఆయన అన్నారు. మతం పేరిట రాజకీయాల్లో లబ్ధి పొందడం బిజెపికి పరిపాటి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవిధాన్ బచావో కమిటీ వేస్తామని తెలిపారు. 2026లో డీలిమిటేషన్ దృష్ట్యా.. పార్టీకి సలహాలు.. సూచనలు ఇచ్చేందుకు డీలిమిటేషన్ కమిటీ వేస్తామని అన్నారు.అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్‌ఎస్ పార్టీపై మండిపడ్డారు. ఉనికి కోసమే బిఆర్‌ఎస్ నేతల ఆరాటం అని.. కవిత, కెటిఆర్, హరీశ్‌రావుల మధ్య పోరు నెలకొందని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బిఆర్‌ఎస్ కనపడదు అని తెలిపారు. తాజాగా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసత్య ప్రచారంపై సైబర్‌క్రైమ్‌లో కొండ సురేఖ ఫిర్యాదు చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ సిఎం మార్పు అనేది ప్రతిపక్షాల కల్పి కుట్ర అని అన్నారు.

# వృద్ధులకు చీరల పండ్లు పంపిణీ



**వైరా/మే17(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం సిరిపురం కనకగిరి గ్రామ వాస్తవ్యులు కందిబండ బాలమురళీకృష్ణ సతీమణి. శైలజా రాణి. కుమారులు రాకేష్ రాజేష్ వైరా మండలం గొల్లపూడి వృద్ధ ఆశ్రమంలో రాకేష్ పుట్టినరోజు, రాకేష్ కమలా మానస పెళ్లిరోజు సందర్భంగా శనివారం 22. మంది వృద్ధ మహిళలకు చీరలు . పండ్లు . వృద్ధులకు శైలజారాణి అందజేసినారు . ఈ కార్యక్రమంలో శైలజ రాణి ఇమ్మడి .పుల్లయ్య . దరిపల్లి రుక్కినమ్మ, సోషల్ వర్కర్ .లతీఫ్ . వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

# పిచ్చుకకు దాహం తీర్చిన బాలుడు రిత్విక్



**తల్లాడ/మే17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చాట్ల కృష్ణార్జునరావు సుష్మ కుమారుడు చాట్ల రిత్విక్ ఆటలు ఆడుకునే సమయములో నిమ్మ చెట్టు పైన పిచ్చుక గూడు చేసుకుని నివసిస్తున్న ఆ పిచ్చుక గుడ్లతో ఉన్నది పిచ్చుకకు దాహం తీర్చేందుకు ఆటలు సమయములో చెట్టు దగ్గరకు వెళ్లాడు పిచ్చుక కేకలు విని బాలుడు నీరు కావాలనుకుని డబ్బా పట్టుకొని సబ్బు పెట్టెలో నీరు పోసి ఆ పిచిక దగ్గర పెట్టాడు అప్పుడు కడుపునిండా దాహం తీర్చుకొని ఆ పిచ్చుక బాలుడు రిత్విక్ చప్పట్లు కొడుతూ సంతోషించాడు

## ఏజెన్సీ మండలాల కు సీతా రామ నీళ్లు ఇవ్వాలి
## : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




**సత్తుపల్లి/మే17(జర్నలిస్ట్ వార్త):** సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ మండలాల పరిధిలోని గ్రామాలకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బుగ్గాపాడు, నాగుపల్లి భూమి సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతు భరోసా, పెన్షన్ లు, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరకి ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ భూములను భూమి లేని నిరుపేదలకు పంచాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత అవునూరి మధు కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలు పాల్గొన్నారు.

## మేధా చారిటబుల్ ట్రస్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




**రాయపర్తి/మే17(జర్నలిస్ట్ వార్త):** మేధా చారిటబుల్ ట్రస్ట్ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు గంకిడి సాయి వర్ధన్,బొబ్బల.వర్షిత్ రెడ్డి లు సెలెక్ట్ అయినట్లు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మలత మాట్లాడుతూ సాయి వర్ధన్,వర్షిత్ రెడ్డి లకు శ్రీ మేధా ట్రస్ట్ నుండి సుమారు మూడు నుండి నాలుగు లక్షలు విలువైన రెండు సంవత్సరాల ఉచిత విద్యను ప్రఖ్యాత నారాయణ, శ్రీ చైతన్య కాలేజిలలో అందిస్తారని అన్నారు.విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి,వి వి ఆచార్యులు, సత్యనారాయణ, రఘు, నాగరాజు, వెంకటరమణ, శ్యాంసుందర్, అనిత రాణి, శ్రీదేవి, బోజ్య నాయక్ , స్వామి, అమర స్వర్ణ ,శివకృష్ణ అభినందించారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపర్తి/మే17(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ శివరాజ్ సోదరి మచ్చ శ్రీదేవి ఇటీవల అనారోగ్యం తో మరణించగా శనివారం మృతురాలి కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతా రంగా రెడ్డి పరామర్శించి బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బందెల బాలరాజ్, కర్ర రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,గుడ్ల గురునాథం, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, మచ్చ శ్రవణ్ కుమార్, ఐత జంపి, మైస వెంకటేశం, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంఘంలో సరస్వతి పుష్కరాలు ఎంతో ఘనంగా నిర్వహించడం సంతోషం

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**






**భూపాలపల్లి/మే17(జర్నలిస్ట్ వార్త):** త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా ఉదయం 10 గంటలకు కాళేశ్వరం చేరుకున్న మంత్రి త్రివేణి సంగమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, భూపాలపల్లి, రామగుండం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ లతో పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతను దర్శించుకున్నారు. తదుపరి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని సరస్వతి పుష్కరాలు సందర్భంగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు.భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం. మొట్ట మొదటి పుష్కరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను కూడా సరస్వతి పుష్కరాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పనులన్నీ ఇప్పటి నుండే చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసుకుని గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. సరస్వతి. పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం 11 గంటలకు. మంత్రి తిరుగు ప్రయాణ మయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో, వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో జిల్లా బాసులు

**-బైక్ పై ప్రయాణిస్తూ ట్రాఫిక్ ను చెక్క దిద్దిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే**




**కాళేశ్వరం/మే17(జర్నలిస్ట్ వార్త):** సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ లు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్ధరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రత్యక్షంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

## మధిర, మున్సిపాలిటీ టీడీపీఅధ్యక్షులుగా మల్లాది హనుమంతరావు ఎంపిక





**మధిర/మే17(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం పార్లమెంటరీ. నియోజకవర్గ టీడీపీ కన్వినర్ అధ్యక్షతన , మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిథి గుత్తా సీతయ్య పాల్గొన్న , శనివారం జరిగిన మధిర మున్సిపల్ టీడీపీ ప్రత్యేక సమావేశంలో మల్లాది హనుమంతరావు అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర బాబు రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కుమార్ మధిర రూరల్ మండల్ టీడీపీ బాధ్యులు మార్నీడు పుల్లారావు జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడె పల్లి రాణి కోనేరు రాణి అంగడాల పార్వతి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.మధిర టౌన్ మున్సిపాలిటీ లోని 22 వార్డులటీడీపీ అధ్యక్ష కార్యదర్సులు మధిర మున్సిపల్ టౌన్ కమటీకి ఏకగ్రీవంగా వచ్చిన ప్రతిపాదనలను రాస్ర కమిటీ ఆమోదించన తదుపరి ప్రకటిస్తామని పరిశీలకులు గుత్తా సీతయ్య తెలిపారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరుగు మహానాడు కార్య క్రమములలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానించారు. త్వరలో వ చ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని రామనాథం పిలుపు నిచ్చారు

# ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్

**ములుగుమే17(జర్నలిస్ట్ వార్త):** ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది. సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ-చత్తీస్ ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రే గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు.




వారి దగ్గర నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శబరిష్ ఎదుట వివిధ హోదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నా- ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే, లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారి ఆకౌంట్లో జమ చేస్తున్నా మని ఎస్పీ శబరిష్ తెలిపారు. లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ, నితీష్ లు

## - యూత్ కాంగ్రెస్ నిరసనలు



**పర్వతగిరి/మే17(జర్నలిస్ట్ వార్త):** ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ, నితీష్ కుమార్ లకు వ్యతిరేకంగా, రాహుల్ గాంధీకి సంఘీభావంగా పర్వతగిరి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కృష్ణ అల్లవారు,జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ సూచనల మేరకు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ ని దుర్భంగాలో బీహార్ పోలీసులు అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కలువకుండా, నిర్బంధల మధ్య తన కార్యక్రమాలు చేసుకోవాలని ఒక నియంతృత పాలన సాధిస్తూ అక్రమ కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మోడీ, నితీష్ కుమార్ లకు వ్యతిరేకంగా, రాహుల్ గాంధీకి సంఘీభావంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి, ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చెయ్యాలనే మతతత్వ బిజెపి పార్టీకి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని దానికి ఈ కేసులు ఎఫ్ ఐ ఆర్ లు స్పష్టమైన సంకేతమని యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజేష్, వెంకన్న, శ్రావణ్, రంజిత్, దేవేందర్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట/మే17(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ మైదం తేజ – నర్సయ్య దంపతుల కుమారుడు మైదం శ్రీకాంత్ – సుప్రియల వివాహ రిసెప్షన్ లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్,తప్పేట రమేష్,మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ అమిరుద్దీన్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,గొట్టే శివ,తలబోయిన రాజు,రెడ్డబోయిన రాజు,మైదం రాము తదితరులు పాల్గొన్నారు





## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన

పర్వతగిరి/మే17(జర్నలిస్ట్ వార్త):మండలంలోని జమలాపురం గ్రామములో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో శంకర్ నాయక్, హౌసింగ్ ఏఈ ఉదయశ్రీ, పంచాయతీ కార్యదర్శి దివ్య పరిశీలించారు. ఈ సందర్భంగా బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం కాని ఇల్లులు నిర్మాణ పనులు త్వరగా చేయలని అన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా/మే17(జర్నలిస్ట్ వార్త):** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాందాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంత లో బడ్జెట్ లో ఉన్న ప్రజా సంక్షేమ ఎక్కడ కుంటు పడకూడదని ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను కచ్చితంగా వారికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేది చర్యలు తీసుకొందని గుర్తు చేశారు. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటమే కాకుండా ఏదైతే హామీ ఇచ్చిందో హామీ ప్రకారం నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబంలో వివాహంలో హార్దిక నిబంధన ఉండకూడదని ఆడకూతురి వివాహానికి ఎటువంటి ఇద్దబంది లేకుండా ఆర్థిక సహాయం కింద ఈ ఆర్థిక సహాయానికి ప్రభుత్వం అందిస్తుందదాన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంని ఆశీర్వదించాలని తెలిపారు. సీఎం సహాయ నిధి కింద రోగులకు హాస్పటల్ వైద్య ఖర్చుల నిమిత్తం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, , ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, చింతనిప్పు మాధవరావు, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, శీలం నాగిరెడ్డి, షేక్ సైదా, తుమ్మల సత్యం, శ్రీరామునెని తిరుపతిరావు, నర్వనేని అశోక్, కట్ల సంతోష్, కోలికొండ వీరభద్రం, కంభంపాటి సత్యనారాయణ, జవ్వాజి నాగరాజు, మోరంపూడి మధు, నాగనబోయిన కృష్ణ, పఠాన్ జాన్, తడికమళ్ళ నాగేశ్వరాలు, కొరివి కాటమరాజు, తెల్లూరి వీరయ్య, శ్రీనివాసరావు, తదితర పాల్గొన్నారు.

## నూతన ఏసీపీ ని కలిసిన ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) కమిటీ సభ్యులు



**నర్సంపేట/మే17(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా నర్సంపేటకు నూతనంగా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ రెడ్డి ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతు ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి అరికట్టడంలో పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుట్కా, తంబాకు లాంటివి నియోజకవర్గం ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దీంతోపాటు ఇష్టానుసారంగా వ్యవహరించే భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని అన్నారు. దానికి ఏసీపీ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.ం

## గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలి -జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**



**నర్సంపేట /మే17(జర్నలిస్ట్ వార్త):** గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు, మేకలు పెంపకందార్ల సంఘంట జీఎంపీస్ఊ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలి చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు గొర్రెల పంపిణీ పై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు. గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా, కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు, గొర్రెలకు, మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కవస్తున్న ఏ ఒక్క హామీని అమలు చేయకుండా, పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు, గొర్రెల కోసం కటిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు, తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు భాగంగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్లకురుమలకు 5000 రూపాయల పింఛన్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ నిర్మించాలని, మేత భూముల కోసం కేటాయించిన 559,1016 జీవోలు పకడ్బందిగా అమలు చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**తల్లాడ/మే17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం – నారాయణపురం గ్రామం – మాజీ ఎంపీపీ " కాంపెల్లి రాము కొన్ని నెలలు క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందగా విద్యుత్ శాఖ సహకారం తో శనివారం మృతుని కుటుంబ సభ్యులకు 5 లక్షలు రూపాయలు విలువ గల చెక్కును సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఎలక్ట్రికల్ డి ఈ



రాములు నాయక్ . రాము చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, నీరజ ప్రభాకర్ చౌదరి, దీవెన కృష్ణయ్య , కటికి కిరణ్, , మారెళ్ళ మల్లికార్జునరావు జోసెఫ్‌పొట్టేటి జనార్దన్ రెడ్డి, నారాయణ పురం గ్రామ కాంగ్రెస్ రాయల రాము గుర్రం శీను భూక్య అంజి అజయ్ బుచ్చిబాబు , కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం..

**ప్రజలు మేధావులతో చర్చించాకే చట్టంగా రూపకల్పన..**

**భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్ రైతులను అధికారులు ఇబ్బంది పెట్టవద్దు.**

**రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**





(హైదరాబాద్)**మే17(జర్నలిస్ట్ వార్త):** మే17,భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని,18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని,అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నాకే అన్నింటినీ క్రోడీకరించి ఈ చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులు,ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పేదవారికి న్యాయం జరగాలని,భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు.

రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు.గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు.పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని,వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తహశీల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆపిల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమం ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో సర్వేయర్లను నియమిస్తున్నామని ప్రతి మండలంలో 10 నుంచి 15 మందిని నియమిస్తామని తెలిపారు.జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10, 956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు.డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు భూహక్కు పత్రాలను మంత్రి పొంగులేటి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# అరెస్ట్‌ల వెనక కుట్ర కోణం

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక



**గుంటూరు,మే17(జర్నలిస్ట్ వార్త):** ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది.. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.. రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్ట్‌లు అంటూ ఆరోపణలు గుప్పించారు.

# ప్రధాని ని కలిసిన మంత్రి నారా లోకేశ్...




**ఢిల్లీ మే17(జర్నలిస్ట్ వార్త):** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. శనివారం సాయంత్రం నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశం ప్రధానమంత్రి ఆహ్వానం మేరకే జరిగినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించిన విషయం విదితమే. ఆ పర్యటన సందర్భంగా, నారా లోకేశ్‌ను ఢిల్లీ వచ్చి తనను కలవాల్సిందిగా ప్రధాని సూచించారు. ఈ నేపథ్యంలోనే, లోకేశ్ ఇవాళ తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, లోకేశ్ దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుమారుడు, చిన్నారి దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. కుటుంబపరమైన విషయాలతో పాటు, ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు కూడా వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ఈ నెల 20 వరకు రిమాండ్

## ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి జూన్ 20 వరకు జ్యుడీషియల్ కస్టడీ



**గుంటూరు,మే17(జర్నలిస్ట్ వార్త):** ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఈ కేసులో ఏ31 నిందితుడిగా ఉన్న సీఎంవో మాజీ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, ఏ32 నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలకు ఈ నెల 20వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి సీఐడీ అధికారులు వీరిద్దరినీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు అనంతరం వారిని నేడు ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, నిందితులిద్దరికీ రిమాండ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు.

ఈ మద్యం కుంభకోణం కేసులో రాష్ట్ర నేరపరిశోధన విభాగం (సీఐడీ) దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు మొత్తం ఏడుగురు వ్యక్తులను సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. గతంలో రాజ్ కసిరెడ్డి, చాణక్య, సజ్జల శ్రీధర్‌రెడ్డి, దిలీప్, గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేయగా, తాజాగా ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అరెస్టుతో ఈ సంఖ్య ఏడుకు చేరింది. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు, ఈ కుంభకోణంలో ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలు అత్యంత కీలకమైన పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. వారి పాత్రపై మరింత లోతుగా విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

# చురుగ్గా 'నైరుతి'..
# నేడు, రేపు మోస్తరు వానలు

## రాష్ట్రంలో వడదెబ్బకు ఇద్దరు.. పిడుగుపాటుకు మరో ఇద్దరి మృతి



**(హైదరాబాద్)మే17(జర్నలిస్ట్ వార్త):** పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆది, సోమవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశముందని వెల్లడించింది. మూడు రోజుల పాటు ఎండలు తక్కువే ఉంటాయని.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశముందని వివరించింది. కాగా, రాష్ట్రంలో వడదెబ్బకు ఇద్దరు.. పిడుగుపాటుకు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. రెండు, మూడు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాల ప్రభావంతో ఎండల తీవ్రత కాస్త తగ్గింది. శనివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో అత్యధికంగా 41.7 డిగ్రీలు నమోదైంది. నల్లగొండ జిల్లా డిండి మండలం సింగరాజుపల్లిలో పంచాయతీ పారిశుధ్య కార్మికుడు పొనుగోటి రామేశ్వర్‌రావు (60), ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామచంద్రపురంలో తొర్లపాటి దాసు (80) వడదెబ్బకు అస్వస్థత చెంది మృతి చెందారు. కాగా, మంచిర్యాల జిల్లా నెన్నెలలో అత్యధికంగా 6.9, నిజామాబాద్ జిల్లా బాల్కొండలో 5.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పిడుగుపాటుకు గురై మెదక్ జిల్లా తూప్రాన్ పరిధిలోని పడాలపల్లికి చెందిన పంబాల ప్రసాద్ (15), నడిపల్లి యశ్వంత్ (13) మృతి చెందారు.

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు
# ఉచిత బస్సులు

## పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి -175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు

## సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం -కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియ

## కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం -స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**కర్నూలు,మే17(జర్నలిస్ట్ వార్త):** ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ పక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ




వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# పాక్‌కు గూఢచర్యం: ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్



**ఢిల్లీ మే17(జర్నలిస్ట్ వార్త):** భారత సైనిక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేసిందన్న తీవ్ర ఆరోపణలపై ప్రముఖ ట్రావెల్ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న 33 ఏళ్ల జ్యోతి, గతంలో పాకిస్థాన్ హైకమిషన్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై, ఆ దేశంపై అమితమైన ఆసక్తిని కనబరిచిన వీడియో ఇప్పుడు కీలకంగా మారింది. ఆ వీడియోలోని సాక్ష్యాధారాలే ఈ కేసులో ఆమె మెడకు చుట్టుకున్నాయి. తాజాగా హిసార్‌లో ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు, ఐదు రోజుల పోలీస్ కస్టడీకి తరలించారు.

ఇఫ్తార్ విందులో పాక్ అధికారికి ఆత్మీయ పలకరింపు

గతేడాది మార్చి 30న జ్యోతి మల్హోత్రా తన యూట్యూబ్ ఛానల్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఇచ్చిన ఇఫ్తార్ విందుకు తాను ఆహ్వానితురాలిగా వెళ్లినట్లు ఆ వీడియోలో ఆమె తెలిపారు. హైకమిషన్ ప్రాంగణంలోకి అడుగుపెడుతూ, అక్కడి అలంకరణను "అద్భుతం" అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ వీడియోలో, గతంలో గూఢచర్యం ఆరోపణలపై భారత్ నుంచి బహిష్కరణకు గురైన పాకిస్థాన్ హైకమిషన్ అధికారి ఎహసాన్-ఉర్-రహీమ్ అలియాస్ డానిష్‌ను ఆమె ఆప్యాయంగా పలకరించడం స్పష్టంగా కనిపిస్తుంది. వారి సంభాషణను బట్టి వారి మధ్య ముందునుంచే మంచి పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. రహీమ్ కూడా జ్యోతిని అక్కడున్న ఇతర అధికారులకు 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానల్ నిర్వాహకురాలిగా పరిచయం చేశారు.

హైకమిషన్‌లోని వాతావరణం గురించి తన వీక్షకులకు వివరిస్తూ, జ్యోతి హిందీ, ఇంగ్లీష్ కలగలిపి, "నేను మాటల్లో చెప్పలేనంతగా ముగ్ధురాలినయ్యాను. చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఎంతగానో ఆశ్చర్యపోయాను" అని వ్యాఖ్యానించారు. రహీమ్, జ్యోతిని తన భార్యకు పరిచయం చేయగా, వారు పరస్పరం పలకరించుకున్నారు. అనంతరం రహీమ్, మార్చి 23న జరుపుకునే పాకిస్థాన్ దినోత్సవం గురించి జ్యోతికి వివరించారు. "ఇంత గొప్ప స్వాగతం, ఏర్పాట్లు చూసి చాలా సంతోషంగా ఉంది" అని జ్యోతి చెప్పగా, "పాకిస్థానీయులు ఇంతే" అని రహీమ్ బదులిచ్చారు. ఈ క్రమంలో జ్యోతి, రహీమ్ దంపతులను హర్యానాలోని హిసార్‌లో ఉన్న తమ గ్రామానికి ఆహ్వానిస్తూ, "మా ఊరి ఆతిథ్యం చూడండి, చాలా బాగుంటుంది" అని అన్నారు. అంతటితో ఆగకుండా, విందులో పాల్గొన్న పలువురిని "మీరు పాకిస్థాన్ వెళ్లారా?" అని అడుగుతూ, వారు అవునని చెప్పినప్పుడల్లా "నేను కూడా వెళ్లాలనుకుంటున్నాను" అంటూ తన కోరికను వెలిబుచ్చారు. మరో యూట్యూబర్‌తో, "ఆశాజనకంగా నాకు వీసా వస్తుంది, మనం కలిసి వెళ్దాం" అని అన్నారు. అక్కడే ఉన్న కొంతమంది చైనా అధికారులను కూడా కలిసి, "నాకు వీసా ఇవ్వండి!" అంటూ చైనా వీసా కోసం కూడా అభ్యర్థించడం గమనార్హం.

# నేడే పీఎస్ఎల్వీ-సీ 61
# రాకెట్ ప్రయోగం



**సూళ్లూరుపేట, మే17(జర్నలిస్ట్ వార్త):** పీఎస్ఎల్వీ-సీ 61 ప్రయోగ సన్నాహాలు శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో పూర్తయ్యాయి. శాస్త్రవేత్తలతో షార్ సందడిగా మారింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక మీద రాకెట్ నింగిలోకి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. అంతకుమునుపు పీఎస్ఎల్వీ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ ఫెసిలిటీ (పీఐఎఫ్)లో రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులు పూర్తిచేసి ప్రయోగ వేదిక వద్దకు తరలించి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని అనుసంధానం చేశారు. శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ ఆదివారం ఉదయం వరకు 22 గంటలపాటు కొనసాగనుంది. కౌంట్‌డౌన్ సమయంలోనే రాకెట్‌లోని రెండు, నాలుగు దశల్లో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రీయను శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లో నిగమ్నమై ఉన్నారు. ప్రయోగ నేపథ్యంలో షార్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్ర మర్గాన కూడా జల్లెడపట్టి గాలిస్తున్నారు. పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది 63వ ప్రయోగం కాగా షార్ నుంచి 101 ప్రయోగం కావడం విశేషం. 18 నిమిషాల్లో నిర్ణీత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని రాకెట్ చేరవేస్తుంది.

నాలుగు దశల్లో ..

139 టన్నుల ఘన ఇంధనం గల మొదట దశ భూమికి 69 కి.మీ ఎత్తులోకి 111.64 సెకన్లకు పూర్తవుతుంది. 41 టన్నుల ద్రవ ఇంధనం గల రెండోదశ 264.34 సెకన్లకు 231 కి.మీ ఎత్తులోకి ఉపగ్రహాన్ని తీసుకువెళ్తుంది. మూడో దశలో 7.65 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. 493 సెకన్లకు 443 కి.మీ ఎత్తులోకి శిఖరభాగాన్ని చేరుస్తుంది. 2.5 టన్నుల ద్రవ ఇంధనం గల నాలుగో దశ 503.40 సెకన్లకు ప్రారంభమై 1012.24 సెకన్లకు 533 కి.మీ ఎత్తులోకి చేరుతుంది. 1059.24 సెకన్లకు 530 కి.మీ ఎత్తులో నిర్ణీత కక్ష్యలోకి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని చేరవేస్తుంది. ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన వెంటనే భూ కేంద్రాలకు సంకేతాలు అందుతాయి.

# ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదుల పట్టివేత

## ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐఏ - కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట

**ముంబై,మే17(జర్నలిస్ట్ వార్త):** పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు- గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు- తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

# ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు - అనంతలో తిరంగా ర్యాలీ

## భారత్ సత్తా చాటిందన్న మంత్రి పయ్యావుల






**అనంతపురం,గుడివాడ మెయిల్, మే 17:** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో దేశ సైనికులకు
కృతజ్ఞతలు తెలుపుతూ అనంతపురంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా.. జాతీయ జెండా చేత పట్టు-కుని నగర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్.. ఎమ్మెల్యేలు దగ్గుపాటి, పల్లె సింధూర, బండారు శ్రావణి ఇతర ప్రజా ప్రతినిధులు సహ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ,మాజీ సైనికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా చాటామన్నారు. ఉగ్రవాదం పేరుతో దేశాభివృద్ధిని అడ్డుకునే కుట్రలు, కుతంత్రాలు దేశాన్ని ఏమీ చేయలేవన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశ సైన్యం శక్తి ఏంటన్నది యావత్ దేశానికి తెలిసిందన్నారు. పెహల్గాంలో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీస్తే.. మన సైనికులు కేవలం ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడులు చేశారన్నారు. గుంటూరులో ఆపరేషన్ సింధూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి భారీగా హాజరైన ప్రజలు.. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గం అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామనన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హట్సాఫ్ అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యం అని పెమ్మసాని చెప్పుకొచ్చారు.

# పురుషుల పాలిట మృత్యుఘంటికలు మోగిస్తున్న

# ‘బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్’

**‘బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్’ తో మహిళల కన్నా పురుషులకే అధిక మరణాలు**

**పురుషుల్లో మరణాల రేటు 11.2%, మహిళల్లో ఇది 5.5%గా నమోదు**

**టకోత్సుబో కార్డియోమయోపతీ లక్షణాలు గుండెపోటును పోలి ఉంటాయి**

**తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడి ఈ వ్యాధికి ప్రధాన కారణం**




**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** సాధారణంగా “బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్”గా పిలిచే టకోత్సుబో కార్డియోమయోపతీ విషయంలో ఓ కీలకమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, మరణాల రేటు మాత్రం పురుషుల్లోనే రెండు రెట్లకు పైగా అధికంగా ఉన్నట్లు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ఈ పరిస్థితి వైద్య నిపుణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### అధ్యయనంలో వెల్లడైన వాస్తవాలు

2016 నుంచి 2020 మధ్య కాలంలో అమెరికాలోని వివిధ ఆసుపత్రుల్లో టకోత్సుబో కార్డియోమయోపతీతో బాధపడుతూ చికిత్స పొందిన దాదాపు 2 లక్షల మంది రోగుల డేటాను పరిశోధకులు విశ్లేషించారు. ఈ విశ్లేషణలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి.
మొత్తం కేసుల్లో 83 శాతం మహిళలే ఉన్నప్పటికీ, వ్యాధి తీవ్రత మరణాల రూపంలో పురుషుల్లో ఎక్కువగా కనిపించింది. పురుషుల్లో మరణాల రేటు 11.2 శాతంగా ఉండగా, మహిళల్లో ఇది 5.5 శాతంగా మాత్రమే నమోదైంది. మొత్తం మీద ఈ వ్యాధి కారణంగా మరణాల రేటు 6.5 శాతంగా ఉందని, ఐదేళ్ల అధ్యయన కాలంలో ఇందులో పెద్దగా మార్పు లేకపోవడం ఆందోళనకరమని నిపుణులు పేర్కొంటున్నారు.

### ఏమిటీ టకోత్సుబో కార్డియోమయోపతీ?

టకోత్సుబో కార్డియోమయోపతీ అనేది ఓ తాత్కాలిక గుండె జబ్బు. తీవ్రమైన మానసిక లేదా శారీరక ఒత్తిడికి గురైనప్పుడు ఇది సంభవిస్తుంది. ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు గుండెపోటును పోలి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇది నయం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, కొన్నిసార్లు ఇది కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం, కార్డియోజెనిక్ షాక్, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు.

### నిపుణుల ఆందోళన

ఈ అధ్యయన రచయిత, అరిజోనా విశ్వవిద్యాలయం సార్వర్ హార్ట్ సెంటర్‌లో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు క్లినికల్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ అయిన డాక్టర్ ఎం. రెజా మొవహెద్ మాట్లాడుతూ, “టకోత్సుబో కార్డియోమయోపతీ వల్ల మరణాల రేటు ఐదేళ్ల అధ్యయన కాలంలో గణనీయమైన మార్పులు లేకుండా అధికంగా ఉండటం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఆసుపత్రిలో చేరిన వారిలో తీవ్ర సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయి” అని తెలిపారు. “ఇలా మరణాల రేటు ఎక్కువగా కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితికి మెరుగైన చికిత్స, కొత్త వైద్య విధానాలను కనుగొనడానికి మరింత పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ఇది సూచిస్తోంది” అని ఆయన వివరించారు.

### ఇతర ముఖ్యాంశాలు

ఈ అధ్యయనం ప్రకారం, టకోత్సుబో కార్డియోమయోపతీ బాధితుల్లో కంజెషన్ వల్ల కలిగే గుండె వైఫల్యం (35.9%), ఏట్రియల్ ఫిబ్రిలేషన్ (20.7%), కార్డియోజెనిక్ షాక్ (6.6%), పక్షవాతం (5.3%), గుండె ఆగిపోవడం (3.4%) వంటి ప్రధాన సమస్యలు కనిపించాయి. 61 ఏళ్లు పైబడిన వారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, 31-45 ఏళ్ల వయసు వారితో పోలిస్తే 46-60 ఏళ్ల మధ్య వయస్కులలో ఈ వ్యాధి 2.6 నుంచి 3.25 రెట్లు అధికంగా ఉన్నట్లు తేలింది.
శ్వేతజాతీయులలో ఈ వ్యాధి రేటు అత్యధికంగా (0.16%) ఉండగా, స్థానిక అమెరికన్లు (0.13%), నల్లజాతీయులలో (0.07%) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. బాధితుల మధ్యస్థ గృహ ఆదాయం, ఆసుపత్రి పరిమాణం, ఆరోగ్య బీమా స్థితి వంటి సామాజిక ఆర్థిక అంశాలలో కూడా గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు విశ్లేషణలో తేలింది.
పురుషులలో మరణాల రేటు అధికంగా ఉండటానికి ఒత్తిడిని ఎదుర్కొనే విధానంలో తేడాలు, సామాజిక మద్దతు తక్కువగా ఉండటం వంటివి కారణాలు కావచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ లింగ వ్యత్యాసాలను పరిష్కరించడానికి, వ్యాధిపై అవగాహన పెంచడానికి మరియు ప్రత్యేక చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఈ అధ్యయనం నొక్కి చెబుతోంది

# శ్రీ వరిసాగుపై చైతన్యం రావాలి

## రైతులు అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు,మే17(జర్నలిస్ట్ వార్త):** శ్రీ వరిసాగు యాజమాన్య పద్ధతులపై రైతులుఅవగాహన పెంచుకోవాలని పలువురు వ్యవసాయ వేత్తలు తెలిపారు. శ్రీవరి సాగు నారు నాటడం, విత్తనాలు ఎద జల్లడం రెండు విధాలుగా చేసుకోవచ్చన్నారు. నీటి యాజమన్య పద్ధతులే ప్రధానం అన్నారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం శ్రీ వరిసాగు విధానంగా వివరించారు. నత్రజని చాలా తక్కువ మోతాదులో వాడాలని, సేంద్రియ ఎరువులనే వినియోగించాలన్నారు. డెల్టా ప్రాంతంలో నీటి ఎద్దడి తక్కువగా ఉన్నందున, తక్కువ నీటిని వినియోగిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో శ్రీ వరిసాగు ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చన్నారు. ఈతరహాలో బళ్ళారిలో ఎకరాకు 66బస్తాల దిగుబడి సాధించగా, దుగ్గిరాల మండలం చిలువూరులో 48బస్తాలు, బుర్రిపాలెం రైతు 44బస్తాలు దిగుబడులు సాధించినట్లు వివరించారు. రైతు ప్రయోజనాలకు అనుగుణంగా నూతన వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కార్యక్రమాల ఏర్పాటు చేయడం పట్ల, రైతులు నిర్వాహకులను అభినందించారు. నీటి యాజమాన్య పద్ధతులు, సేంద్రియ ఎరువుల వాడకం, వరినాటే సమయంలో మొక్కకు, మొక్కకు మధ్య నిర్దేశించిన దూరం అమలు చేయడం వంటి మెళకువలు పాటించడం ద్వారా శ్రీ వరిసాగులో అధిక దిగుబడులు సాధించొచ్చని వివరించారు. రైతు వ్యవసాయ ప్రయోజనాలకు అద్దంపడుతూ, శ్రీ వరిసాగుకు, ఎన్‌ఆర్ఐ పి-003-రవి రకం విత్తనం వినియోగించాలని, నేల చదునుగా ఉండాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వరి నాట్ల విషయంలో ఒకమొక్క నాటాలని, మొక్కల మధ్య నిర్దేశించిన దూరం పాటించాలన్నారు.

# తిరుపతి గంగమ్మ జాతరకు అరుదైన గుర్తింపు

## పాఠ్యాంశంగా చేర్చిన తమిళనాడు ప్రభుత్వం



**తిరుపతి,మే17(జర్నలిస్ట్ వార్త):** రాయలసీమలో సుప్రసిద్ధ జాతరగా పేరొందిన తిరుపతి తాతయ్యగుంట ’గంగమ్మ జాతర’కు అరుదైన గౌరవం దక్కింది. పాఠ్య పుస్తకాలలో జాతరను పాఠ్యాంశంగా తమిళనాడు ప్రభుత్వం పెడుతోంది. పదో తరగతి తెలుగు రీడర్‌లో గంగ జాతర పాఠ్యాంశం ఉంటుంది. ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పేట శ్రీనివాసులు రెడ్డి రాసిన గంగ జాతరను తమిళనాడు సర్కార్ పాఠ్యాంశంగా ముద్రించింది. జానపద సాహిత్యాన్ని ఆదరించిన తమిళనాడు ప్రభుత్వానికి రచయిత పేటశ్రీ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ 2023లో ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గంగమ్మ తల్లి జాతరకు దాదాపు తొమ్మిది శతాబ్దాల గొప్ప చరిత్ర ఉంది. గంగమ్మను శ్రీ వేంకటేశ్వర స్వామి చెల్లెలుగా భావిస్తారు. శ్రీవారికి స్వయాన చెల్లెలుగా టీ-టీ-డీ నుంచి గంగమ్మ సారె అందుకుంటోంది. సనాతన సంప్రదాయాలు, సంస్కృతిని అనుసరిస్తూ జాతరలో రోజుకో వేషం ధరిస్తూ ఏడు రోజుల పాటు- భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. దుష్టుల నుంచి స్త్రీలను కాపాడటానికి స్వయానా అమ్మవారు వివిధ వేషాలతో సాక్షాత్కరించిందన్న విశ్వాసంతో భక్తులు మొక్కులు చెల్లించుకొంటు-న్నారు. మాతంగి వేషంలో మగవారు మహిళల దుస్తులతో నృత్యం చేస్తూ.. అమ్మవారిని దర్శించుకోవడం జాతరలో ప్రత్యేక ఆకర్షణ. ప్రతి ఏడాది చైత్రమాసం చివరి వారంలో ఏడు రోజుల పాటు- జాతర జరుగుతుంది.

------

# వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి

## కాకినాడలో ముగ్గురు, శ్రీకాకుళంలో ఒకరు మృత్యువాత

**విజయవాడ,మే17(జర్నలిస్ట్ వార్త):** వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణంచెందారు. కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తుని హైవేపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. వేగంగా ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్ కి తరలించారు. మృతులు రాజమండ్రి అపోలో ఫార్మసి సిబ్బందిగా పోలీసులు గుర్తించారు. శుక్రవారం రాజమండ్రి నుంచి విశాఖపట్నంలో మీటింగ్ కి వెళ్లి, అనంతరం తిరిగి రాజమండ్రికి వస్తుండగా అర్ధరాత్రి ప్రమాదం చోటు-చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ ఆత్మీయులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇకపోతే శ్రీకాకుళం జిల్లాలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రూరల్ మండలంలోని జాతీయ రహదారిలో నీలం జూట్ మిల్ దగ్గర ట్రావెల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్‌లో రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసమయ్యారు. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బరంపురం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ట్రావెల్ బస్సును ఓ గ్రానైట్ లారీ ఢీట్టింది. దాంతో వెనకాలే ఉన్న మరో గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. సడన్ బ్రేక్ కారణంగా వెనుకనున్న లారీ క్యాబిన్‌పై ఓ గ్రానైట్ బ్లాక్ పడింది. లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనలో మొత్తంగా బస్సుతో సహా నాలుగు లారీలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

## ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవత్ అభినందనలు



**హైదరాబాద్,మే17(జర్నలిస్ట్ వార్త):** డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ’ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

# పిల్లలు ఫ్రీగా మ్యాచ్‌లను చూడొచ్చు..



ప్రస్తుత కాలంలో టెస్ట్ క్రికెట్ పట్ల క్రేజ్ తగ్గిపోతోంది. ఈ ఫార్మాట్‌ను ప్రోత్సహించడానికి అందరూ కొత్త వ్యూహాలను అవలంభిస్తున్నారు. అందుకే ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ప్రైజ్ మనీని రెట్టింపు కంటే ఎక్కువ చేసింది. ఇంతలో ఓ క్రికెట్ బోర్డు టెస్ట్ మ్యాచ్‌ల సమయంలో పిల్లలకు ప్రవేశాన్ని ఉచితంగా కల్పించింది. ఈ కీలక నిర్ణయాన్ని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తీసుకుంది. వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ సందర్భంగా స్టేడియంలోకి పిల్లలకు ప్రవేశం ఉచితం అని క్రికెట్ వెస్టిండీస్(%జఔ×%) వెల్లడించింది.వచ్చే నెలలో ప్రారంభమయ్యే 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను చూడటానికి కరేబియన్‌లోని పిల్లలు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. క్రికెట్ వెస్టిండీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిస్ డెహ్రింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్, గ్రెనడాలోని గ్రెనడా నేషనల్ స్టేడియం, జమైకాలోని సబీనా పార్క్‌లలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌లకు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.కెన్సింగ్టన్ ఓవల్‌లో 'వెస్టిండీస్ హెూమ్-ఫుల్ ఆఫ్ ఎనర్జీ' ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా డెహ్రింగ్ మాట్లాడుతూ.. క్రికెట్ వెస్టిండీస్ కొత్త విధానంలో భాగంగా ఈ చొరవ ప్రారంభించబడిందని అన్నారు. ప్రతి బిడ్డకు టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని క్రికెట్ వెస్టిండీస్ తాము నమ్ముతున్నామన్నారు. కరేబియన్‌లో టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని.. అందుకే ఆ సంవత్సరం మొదటిసారిగా పిల్లలందరూ టెస్ట్ మ్యాచ్‌లను ఉచితంగా చూడగలిగే విధానానని రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. మీకు టికెట్ అవసరం లేదని.. అది మీ హక్కు అంటూ డెహ్రింగ్ పేర్కొన్నారు. అయితే ఎంత వయస్సు వరకు పిల్లలకు ఉచిత ప్రవేశం లభిస్తుందో ఇంకా తెలియరాలేదు.

.........

# నీరజ్ చోప్రాను అభినందించిన ప్రధాని మోడీ






దోహా డైమండ్ లీగ్‌లో భారత 'గోల్డెన్ బాయ్' నీరజ్ చోప్రా శుక్రవారం తొలిసారిగా జావెలిన్‌ను 90 మీటర్లకు మించి విసిరి చరిత్ర సృష్టించాడు. ఫైనల్‌లో తన మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 90.23 మీటర్లు విసిరి తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకున్నాడ. అంతకు ముందు నీరజ్ చోప్రా జూన్ 30, 2022న స్టాక్‌హెూం డైమండ్ లీగ్‌లో 89.94 మీటర్లు విసిరాడు. అయినా నీరజ్ చోప్రా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జర్మనీ క్రీడాకారుడు జులియన్ వెబర్ తన చివరి ప్రయత్నంలో 91.06 మీటర్లు విసిరి మొదటి స్థానంలో నిలిచాడు. దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా అద్భుతమైన ప్రదర్శనను కనబరిచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆయనను ప్రశంసించారు. నీరజ్ చోప్రాను అభినందిస్తూ ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు. "గొప్ప విజయం! దోహా డైమండ్ లీగ్ 2025లో 90 మీటర్ల మార్కును అధిగమించిన తన వ్యక్తిగత అత్యుత్తమ త్రోను సాధించినందుకు నీరజ్ చోప్రాకు అభినందనలు. ఇది అతని అవిశ్రాంత అంకితభావం, క్రమశిక్షణ, అభిరుచి ఫలితం. నీరజ్ ప్రదర్శనతో భారత్ గర్విస్తోంది. " అని ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు.

.............



# అభిమానుల జోష్‌పై నీళ్లు

**కోల్‌కతా అవుట్**
**ప్లేఆఫ్స్‌కు మ్యాచ్ దూరంలో బెంగళూరు**
**ఐపీఎల్ పునఃప్రారంభ మ్యాచ్ రద్దు**
**ఏకధాటిగా కురిసిన వర్షం**
**కోహ్లీకి మద్దతుగా తెలుపు జెర్సీల సందడి**

బెంగళూరు: తొమ్మిది రోజుల విరామం తర్వాత.. అభిమానుల సందడి మధ్య ఆరంభం కావాల్సిన ఐపీఎల్‌కు వరుణుడు షాకిచ్చాడు. శనివారం సాయంత్రం నుంచి ఏకధాటిగా వర్షం కురవడంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు-కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్ల మధ్య ఇక్కడ జరగాల్సిన కీలక మ్యాచ్ రద్దయ్యింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్‌ను కేటాయించారు. ఫలితంగా 13 మ్యాచ్‌లాడి 12 పాయింట్లతో ఉన్న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అటు బెంగళూరు 17 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరింది. ఈ మ్యాచ్‌లో నెగ్గితే రజత్ పటీదార్ సారథ్యంలోని బెంగళూరు నేరుగా ప్లేఆఫ్సకు వెళ్లేది. అంతకుముందు సాయంత్రం ఆరు గంటల నుంచే భారీ వర్షం ఆరంభమైంది. దీంతో టాస్ కూడా వీలు పడలేదు. అయితే స్థానిక చిన్నస్వామి స్టేడియంలో అత్యాధునిక డ్రైనేజి సిస్టం ఉండడంతో మ్యాచ్‌పై ఆశలు పెట్టుకున్నారు. కాసేపు వర్షం ఆగడంతో మ్యాచ్ నిర్వహణకు వీలుగా మైదానం సిబ్బంది రంగంలోకి దిగారు. కాసేపటికే తిరిగి వాన పుంజుకోవడంతో చేసేదేమీ లేకపోయింది. చివరకు రాత్రి 10.23కి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఇదిలావుండగా విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాక బరిలోకి దిగడం ఇదే తొలిసారి కావడంతో



చాలామంది ఫ్యాన్స్ తెలుపు జెర్సీలతో కనిపించారు. తమ అభిమాన క్రికెటర్ ప్రదర్శనను తిలకిద్దామనుకున్న వారికి నిరాశే ఎదురైంది. బెంగళూరు తర్వాతి మ్యాచ్‌ను సొంత మైదానంలోనే ఈనెల 23న సన్‌రైజర్స్‌తో ఆడనుంది. అందులో గెలిస్తే అధికారికంగా ప్లేఆఫ్సకు చేరుతుంది.

# మయాంక్ కెరీర్‌తో ఆట లా

యువ పేసర్ మయాంక్ యాదవ్ క్రికెట్ ప్రవేశం ఓ సంచలనం. బ్యాటర్ల గుండెల్లో గుబులు పుట్టించే వేగంతో బంతులు వేయడం ఈ ఢిల్లీ పేసర్ సొంతం. కానీ తరచూ గాయాల పాలవుతుండడంతో ఈ కుర్ర క్రికెటర్ కెరీరే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది. 2023లో మయాంక్‌ను రూ. 23 లక్షలకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. కానీ గాయంతో ఆ ఏడాది ఐపీఎల్‌లో అతడు ఆడలేకపోయాడు. కోలుకొని 2024 ఐపీఎల్ అరంగ్రేటంలోనే ప్రకంపనలు సృష్టించాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై అతడు 156.7 కి.మీ.వేగంతో బంతి వేసి క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. ఆ సీజన్‌లో అద్భుత బౌలింగ్‌తో వరుసగా రెండు పోటీల్లో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. తర్వాత వెన్నుగాయం తిరగబెట్టడంతో లీగ్ మొత్తానికి దూరమయ్యాడు. ఆపై బెంగళూరులోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఓఈ)లో నెలలపాటు నిపుణుల పర్యవేక్షణలో కోలుకొని తిరిగి బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ద్వారా అరంగేట్రం చేశాడు. అయితే ఈ సిరీస్ ముగిసే సరికి మళ్లీ వెన్ను నొప్పి తిరగబెట్టడంతో తిరిగి సీఓఈకి మయాంక్ వెళ్లక తప్పలేదు. చికిత్స తీసుకొని ఈసారి ఐపీఎల్‌లో రెండు మ్యాచ్‌ల్లో ఆడాడో లేదో మళ్లీ అదే వెన్నుగాయానికి లోనయ్యాడు.

పేసర్లకు గాయాలు సహజమే అయినా.. 22 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ ఇలా తరచూ గాయపడడం మన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలోని స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుల పనితీరుపై సందేహాలు రేకెత్తిస్తున్నాయి. మయాంక్ మరోసారి గాయపడడం ఈ సందేహాలకు తావిచ్చింది. ఇక..రూ. 11 కోట్లతో రిటెన్షన్ చేసుకున్న మయాంక్‌ను ఈసారి ఐపీఎల్‌లో ఆడించాలని లఖ్‌నవూ బీసీసీఐపై ఒత్తిడి తెచ్చిందా..అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్‌లో బరిలో దిగడానికి ముందు సీఓఈలో మయాంక్ కేవలం 10-12 బౌలింగ్ సెషన్లలోనే పాల్గొన్నట్టు సమాచారం. సుదీర్ఘకాలం బౌలింగ్‌కు దూరంగా ఉన్న పేసర్ సామర్థ్యాన్ని అలా కొన్ని సెషన్లలోనే పరిశీలించి పోటీ క్రికెట్ ఆడేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం సబబు కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు..ఈ సీజన్‌కు లఖ్‌నవూ శిబిరంలో చేరేటప్పటికే అతడి వెన్నులో వాపు ఉన్నట్టు సమాచారం.



# ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు

## మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్

ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు టీమ్‌ఇండియా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్?కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్?లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు.'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్?కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్‌ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్?లో మళ్లీ మళ్లీ ఆడాలని




నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్?లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు. ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్?లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్?గా నిర్వహించింది. ఈ ఈవెంట్?కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు. సీఎం ఫడణవీస్‌తో కలిసి రోహిత్ తల్లిదండ్రులు ఈ స్టాండ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోహిత్ తల్లిదండ్రులు, భార్య రితిక ఎమోషన్ అయ్యారు.మరోవైపు, తన పేరుతో ఓ స్టాండ్ ఉన్న స్టేడియంలో మ్యాచ్‌లు ఆడబోతుండడం ప్రత్యేక అనుభూతి అని రోహిత్ అన్నాడు. క్రికెట్ స్టేడియంలో తన పేరిట ఓ స్టాండ్ పెడతారని కలలో కూడా ఊహించలేదని రోహిత్ పేర్కొన్నాడు.



# ఫైనల్లో యుకీ జోడీ

భారత టెన్నిస్ స్టార్ యుకీ భాంబ్రీ.. ఫ్రాన్స్‌లో జరుగుతున్న బార్డాక్స్ చాలెంజర్ టోర్నీలో డబుల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో రెండోసీడ్ యుకీ/రాబర్ట్ గాలోవే (అమెరికా) జోడీ 6-3, 7-6 (7-3)తో బ్రెజిల్‌కు చెందిన మూడోసీడ్ మాటోస/మార్సెలో జంటను ఓడించింది.



## తండ్రి వల్లే ఇంట్లో నుంచి పారిపోయా

హైదరాబాద్ కు చెందిన విజయ్ వర్మ తన కెరీర్ ను ముందుగా నాటకరంగంలో స్టార్ట్ చేశాడు. ఆ తర్వాత పూణెలోని ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ లో చేరి, అక్కడ రెండేళ్ల పాటూ యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకుని ఆ తర్వాత అవకాశాల కోసం ముంబై వెళ్లాడు. ముందు షార్ట్ ఫిల్మ్ తో ఇండస్ట్రీలోకి ఎంటరైన విజయ్ వర్మ ఇప్పుడు బాలీవుడ్ కు వెళ్లి అక్కడ సినిమాలు, సిరీస్‌లు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తాను అసలు సినిమాల్లోకి ఎలా వచ్చాడో అనే విషయంపై మాట్లాడాడు విజయ్ వర్మ. సినిమాల్లోకి వెళ్తానని చెప్పినప్పుడు ఇంట్లో వాళ్లు అసలు ఒప్పుకోలేదని, వాళ్లు తనను ఆ విషయంలో ఎంకరేజ్ చేయనందువల్లే ఇంటి నుంచి పారిపోయి బయటకు వచ్చానని విజయ్ వర్మ వెల్లడించాడు. చిన్నప్పట్నుంచి యాక్టర్ ను కావాలని, దాని కోసం ట్రైనింగ్ కచ్చితంగా తీసుకోవాలని అనుకునేవాడినని, కానీ తన ఆలోచన, నిర్ణయం ఇంట్లో వారికి ఏ మాత్రం నచ్చలేదని చెప్పాడు విజయ్ వర్మ. తమ తండ్రి తనతో అంత క్లోజ్ గా ఉండేవారు కాదని, పిల్లలు క్రమశిక్షణగా ఉండాలని ఆయన ఎప్పుడూ చెప్తుంటారని విజయ్ వర్మ తెలిపాడు అందుకే ఎవరికీ తెలియకుండా ఫ్రెండ్స్ నుంచి డబ్బులు అప్పుగా తీసుకుని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు అప్లై చేసుకుని అక్కడ సీట్ వచ్చాక ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేశానని చెప్పాడు. మామూలుగా ఎవరైనా ఇంట్లో నుంచి బయటికొచ్చేటప్పుడు ఎలాంటి ప్లాన్ చేసుకోరు. బయటికొచ్చాకే ఏం చేయాలా అని ఆలోచిస్తుంటారు. కానీ తాను మాత్రం ముందే అంతా ప్లాన్ చేసుకుని ఆ తర్వాతే ఇల్లు దాటినట్టు వెల్లడించాడు విజయ్ వర్మ. అలా పారిపోయి వచ్చినప్పటికీ, ఇప్పుడు కుటుంబ సభ్యులు తనను చూసి గర్వించే స్థాయికి వచ్చానని, ఇప్పుడు పరిస్థితులన్నీ చక్కబడ్డాయని విజయ్ వర్మ తెలిపాడు. హైదరాబాద్ అయినప్పటికీ సౌత్ సినిమాల్లో నటించకపోవడం గురించి విజయ్ మాట్లాడుతూ, దానికి పెద్దగా కారణాలేమీ లేవని చెప్పాడు. ప్రస్తుతం విజయ్ బాలీవుడ్ సిరీస్‌లు, సినిమాలే చేస్తున్నాడు.




## నయనతారను ఒప్పించేశారు

### చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## కమల్ హాసన్ 'థగ్ లైఫ్' అఫిషియల్ ట్రైలర్




ఎన్నో ఏళ్ల తర్వాత అగ్ర నటుడు కమల్ హాసన్, సీనియర్ దర్శకుడు మణిరత్నం కాంబోలో వస్తున్న చిత్రం థగ్ లైఫ్. కమల్ కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మణిరత్నంకు చెందిన మద్రాస్ టాకీస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నేడు ఈ చిత్రం నుంచి అఫిషియల్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. మణిరత్నం స్టయిల్లో కమల్ హాసన్ మార్క్ మిస్ కాకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. సింబు ప్రతినాయక పాత్ర పోషించినట్టు తెలుస్తోంది. మాంచి గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో స్టోరీ అల్లుకున్నట్టు మణిరత్నం హింట్ ఇచ్చాడు. ఇందులో కమల్ హాసన్, సింబు, త్రిష, ఐశ్వర్యలక్ష్మి, అశోక్ సెల్వన్, అభిరామి, జోజు జార్జ్, నాజర్, మహేశ్ మంజ్రేకర్, అలీ ఫజల్ నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం థగ్ లైఫ్ చిత్రానికి అదనపు ఆకర్షణ. కాగా, ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ను మే 24న నిర్వహించాలని చిత్రబృందం నిర్ణయించింది.

## అలాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ తప్పవు

మూడేళ్ల ముందు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. ముకుంద సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చిన పూజా తక్కువ కాలంలోనే సౌత్ లోని అగ్ర హీరోలందరితో జత కట్టి స్టార్ హీరోయిన్ గా నిలిచింది. కానీ వరుస ఫ్లాపులు పూజాకు తెలుగులో ఆఫర్లను తగ్గించేశాయి.రాధేశ్యామ్ తర్వాత పూజా కెరీర్ బాగా డల్ అయిపోయింది. ఆ తర్వాత నుంచి పూజా ఏ సినిమా చేసినా ఫ్లాపే అవుతుంది. దీంతో దర్శకనిర్మాతలు ఆమె వెంట పడటం మానేశారు. అయితే రీసెంట్ గా సూర్య హీరోగా కోలీవుడ్ లో పూజా హెగ్డే రెట్రో అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే. రెట్రో ప్రమోషన్స్ లో భాగంగా పూజా తాను త్వరలోనే తెలుగులో ఓ లవ్ స్టోరీ చేయబోతున్నట్టు వెల్లడించింది.రెట్రో సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమాను అందరికంటే ఎక్కువగా ఓన్ చేసుకుని మరీ పూజా ప్రమోషన్స్ చేస్తే ఆ సినిమా కూడా అమ్మడి ఆశలపై నీళ్లు చల్లింది. కోలీవుడ్ లోనే సక్సెస్ అవని ఈ సినిమాను తెలుగులో ఎవరూ పెద్దగా పట్టించుకున్నది లేదు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో కలిసి జన నాయగన్ సినిమా చేస్తున్న పూజా ఆ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని చూస్తోంది.జన నాయగన్ హిట్ అయితే పూజాకు మళ్లీ అవకాశాలు వచ్చే ఛాన్సుంది. ఆ సినిమా కూడా అమ్మడికి నిరాశే మిగిలిస్తే ఇక పూజా తన కెరీర్ పై ఆశలు వదులుకోవాల్సిందేననే పరిస్థితికి వస్తుంది. అయితే పూజా చేతిలో ఆఫర్లున్నా లేకపోయినా అమ్మడు ఫిట్‌నెస్, వర్కవుట్స్ విషయంలో మాత్రం చాలా కేర్ తీసుకుంటూ ఉంటుంది.అందులో భాగంగానే రీసెంట్ గా ఇన్‌స్టాలో అమ్మడు ఓ స్టోరీ పెట్టింది. బ్రెడ్, నూడుల్స్ లాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ చేయాల్సిందేనంటూ పూజా ఓ సెల్ఫీని పోస్ట్ చేసింది. ఆ సెల్ఫీలో పూజా అప్పుడే వర్కవుట్స్ చేసి అలసిపోయి పడుకున్నట్టు కనిపిస్తోంది. పూజా షేర్ చేసిన ఈ సెల్ఫీ స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.



## హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

### నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను వేసిన ప్రతి అడుగుకు మీరు సహకరించారు. ఈరోజు ఇక్కడ కేన్స్‌లో ఇలాంటి అద్భుతమైన క్షణాలు గడుపుతానని కలలో కూడా ఊహించలేదని అన్నారు.

## ప్రభాస్ కు రుణపడి ఉంటా

### రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్నారు... : మంచు విష్ణు

నటుడు మంచు విష్ణు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు, పలు ఆసక్తికర విషయాలతో పాటు కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తన చిత్ర ప్రయాణంలో ఎదురైన ఇబ్బందులు, కొందరి ప్రవర్తన గురించి మాట్లాడుతూ, సొంతవాళ్లే తన పతనం కోరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, అడగ్గానే సాయం చేయడానికి ముందుకొచ్చిన ప్రభాస్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.ఈ సినిమా కోసం ప్రభాస్ చేసిన సహాయాన్ని విష్ణు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈ రోజుల్లో చిన్న స్థాయి నటులు కూడా సరిగ్గా పట్టించుకోరు, సాయం చేయరు. కానీ, అంత పెద్ద స్టార్ అయిన ప్రభాస్ ఎలాంటి గర్వం చూపించకుండా, అడగ్గానే వెంటనే 'కన్నప్ప'లో నటించేందుకు అంగీకరించారు. నా రక్తం పంచుకు పుట్టినవాళ్లే నా పతనం కోరుకుంటున్న ఈ తరుణంలో, ప్రభాస్ నాకు అండగా నిలవడం గొప్ప విషయం. అందుకే ఆయనంటే నాకు చాలా గౌరవం" అని విష్ణు భావోద్వేగంగా పేర్కొన్నారు.'కన్నప్ప' చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ తారలు కూడా కీలక పాత్రల్లో నటించారని విష్ణు వెల్లడించారు. వారందరూ తనపై ఉన్న అభిమానంతోనే ఈ చిత్రంలో భాగమయ్యారని, వారి సహకారాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని చెప్పారు. సినిమా కోసం చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారని, అద్భుతమైన పనితీరు కనబరిచారని ప్రశంసించారు. మరోవైపు, 'కన్నప్ప' సినిమాలో కొన్ని లోపాలు ఉన్నాయంటూ కొందరు సెన్సార్ బోర్డుకు ఫిర్యాదు లేఖలు రాశారని విష్ణు తెలిపారు. "అలాంటి వారిని చూస్తే నాకు నవ్వొస్తుంది. బహుశా వారికి చరిత్ర సరిగ్గా తెలిసి



ఉండకపోవచ్చు. మేం ఎంతో పరిశోధన చేసి, చాలా మంది అర్చకులకు సినిమా చూపించి, వారి ఆమోదం పొందిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నాం. అందరూ సినిమా చాలా బాగుందన్నారు" అని విష్ణు వివరించారు.తన తండ్రి మోహన్ బాబు ముఖంలో సంతోషం చూడటమే తనకు అన్నింటికన్నా ముఖ్యమని విష్ణు అన్నారు. ఆయన కోసమే ఈ సినిమాలో చాలా విషయాలను జాగ్రత్తగా చూసుకున్నానని... తన సినిమా విషయంలో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.



## చార్మీ.. చాలా రోజుల తరువాత

టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అనుకోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు.